సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242





తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :50,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, శనివారం 07-03-2026

### శంకుస్థాపన చేసింది నేనే
# పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే
- వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 30 ఏళ్లు పూర్తి
- నాడు ప్రకాశం ప్రజల కష్టాలు చూడలేకే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టానన్న సీఎం
- ఈ ఏడాది జులై నాటికి తొలి దశ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలు అందిస్తాం
- 2027-28 నాటికి వెలిగొండ ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడి
- గత ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం చేసిందని విమర్శ



**అమరావతి :**

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి సరిగ్గా 30 ఏళ్లు పూర్తయ్యింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే" అని ఆయన స్పష్టమైన ప్రకటన చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా రైతాంగం చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని, భవిష్యత్ కార్యాచరణను ఆయన ప్రజలతో పంచుకున్నారు. 1996 మార్చి 5వ తేదీ తనకు ఇంకా స్పష్టంగా గుర్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.
ఆనాడు ఉమ్మడి ప్రకాశం - మిగతా 2 లో

### 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం
# ఆవేదన కలిగిస్తోంది'



- ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్
- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ

**అమరావతి :**

రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల - మిగతా 2 లో


2 లో

# జగన్ జీతం తీసుకోవడం లేదు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాకపోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం
- గవర్నర్ ప్రసంగం రోజున సభలో కాసేపు ఉన్నంత మాత్రాన అది పూర్తి హాజరు కాదని వ్యాఖ్య
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదన్న స్పీకర్

### 'భారత అతిథి నౌక'పై
# అమెరికా దాడి చేసింది!

- ఇరాన్ మంత్రి..
- స్పందించిన భారత్
- ఫిబ్రవరి 16 నుండి 25 వరకు విశాఖ తీరంలో విన్యాసాల్లోపాల్గొన్న ఐరిస్ దేనా
- భారత అతిథిపై దాడి జరిగిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఫిబ్రవరి 25 తర్వాత ఆ యుద్ధ నౌక భారత అతిథి కాదన్న అధికార వర్గాలు



**ఢిల్లీ :**

భారత్ తూర్పు తీరంలో జరిగిన నౌక విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా ముంచివేసిన విషయం తెలిసిందే. విశాఖలో జరిగిన విన్యాసాల్లో పాల్గొన్న ఈ నౌక శ్రీలంక సమీపానికి చేరుకుంది. అప్పటికే అమెరికా, ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో... ఐరిస్ దేనా అనే ఈ యుద్ధ నౌకపై అమెరికా దాడి చేసింది.ఈ దాడిని భారత అతిథిపై జరిగిన దాడిగా ఇరాన్ మంత్రి అభివర్ణించగా, భారత ప్రభుత్వ వర్గాలు దీనిని కొట్టిపారేశాయి. ఐరిస్ దేనా మీద దాడిపై ఇరాన్ - మిగతా 2 లో



2 లో

### తిరుపతిలో కవిత నోట
# 'జై ఆంధ్ర' నినాదం

- తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కవిత
- రేణిగుంట విమానాశ్రయంలో జై ఆంధ్ర అంటూ నినాదం
- తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య

### సమస్యలకు సైనిక చర్యలు
# పరిష్కారం కాదు

- యుద్ధాలకు ముగింపు పలకాలి
- భారత ప్రధానమంత్రి మోదీ
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైన- బిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం
- ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్లు ప్రకటించారు



**ఢిల్లీ :**

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. - మిగతా 2 లో


2 లో

# తెలంగాణలో భానుడి భగభగ

- ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచనం

### రాజ్యసభ
# బరిలో కాంగ్రెస్



- నామినేషన్లు దాఖలు చేసిన సింఘ్వీ, నరేందర్ రెడ్డి
- తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్
- అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు
- సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం
- అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

**హైదరాబాద్ :**

తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల - మిగతా 2 లో

### గోదావరి పుష్కరాల కోసం
# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జులై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు



**హైదరాబాద్ :**

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర - మిగతా 2 లో

# సంపాదకీయం

## పశ్చిమాసియా మంటలు!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూల బాధ్యతారహిత చర్యతో ఒక్కసారిగా పశ్చిమాసియా నిప్పులకొలిమైంది. శనివారం ఉదయం ఒక పథకం ప్రకారం ఇజ్రాయెల్, అమెరికా సైనిక బలగాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలు, పట్టణాలపై బాంబులతో, క్షిపణులతో విరుచుకుపడి ఆరంభంలోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతోపాటు ఆయనతో చర్చిస్తున్న కీలకమంత్రులు, రక్షణరంగ బాధ్యులతో సహా దాదాపు 30 మందిని హత మార్చాయి. పర్యవసానంగా యుద్ధం ఆరంభమైన మూడో రోజుకే ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా దేశాలన్నీ భగ్గున మండుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో కోట్లాదిమంది ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కుని ఉన్నారు. మంగళవారం విమాన రాకపోకలు మొదలెడతామని దుబాయ్ అంటు న్నది. సాధ్యాసాధ్యాలపై సంశయాలున్నాయి. సాధారణంగా యుద్ధం తొలి దశలో దేశాధినేతలు, ఇతర కీలక బాధ్యుల జోలికి పోరు. చర్చలకు రప్పించటం, రాజీ తప్ప మరే మార్గమూ లేదన్న అభిప్రాయం కలిగించడం దీని వెనకుండే వ్యూహం. కానీ ట్రంప్, నెతన్యాహూల దుందుడుకుతనం ఆ అవ కాశానికి శాశ్వతంగా తలుపులు మూసింది. అందుకే యుద్ధం ఎడతెగకుండా సాగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ఎప్‌స్టీన్‌తో ఉన్న నీతిబాహ్య సంబంధాలు బట్టబయలు కావటం, స్వీయ తప్పిదాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ దివాలా స్థితికి చేరుకుని సాధారణ ప్రజానీకం దుర్భరమైన స్థితిలో బతుకీడ్వటంవంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగించారు. అటు పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి పదవీభ్రష్టత్వం, జైలు తప్పవని బెంగటిల్లుతున్న నెతన్యాహూ సరిజోడీ అయ్యారు. ఇద్దరికిద్దరూ ప్రపంచాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టారు. అంతక్రితం మాటెలా ఉన్నా పశ్చిమాసియాకు సంబంధించి అమెరికా మూడున్నర దశాబ్దాలుగా కట్టుకథలతో కాలక్షేపం చేస్తోంది. అకారణంగా దాడులకు దిగుతూ, జనహననానికి పాల్పడుతూ తప్పుడు సాకులు వెదుకుతోంది. మొదట ఇరాక్‌కువైట్‌ల మధ్య చిచ్చురగిల్చి, ఆ తర్వాత ఇరాక్‌ను అదుపు చేయడానికంటూ 1990–91లో 'ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్' పేరిట అమెరికా విరుచుకుపడింది. కనీసం అప్పుడు భద్రతా మండలి అనుమతి తీసుకుంది. 35 దేశాలను తోడుతెచ్చుకుంది. అసత్యాలే చెప్పినా దేశ ప్రజలనుద్దేశించి సీనియర్ బుష్ నాలుగు దఫాలు ప్రసంగించారు. కానీ చివరకు అదంతా అమెరికా మాయోపాయం వల్లే జరిగిందని ఆలస్యంగా గ్రహించిన చాలా దేశాలు సీనియర్ బుష్ కుమారుడు జార్జి డబ్ల్యూ బుష్ ఆధ్వర్యంలో సాగిన 2003 నాటి 'ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్' యుద్ధానికి మొహం చాటేశాయి. 'జీవ రసాయన ఆయుధాల' సాకుతో జరిపిన ఆ యుద్ధానికి బ్రిటన్, పోలెండ్, ఆస్ట్రేలియాలు మాత్రమే సహకరించాయి. భద్రతామండలి ఆమోదం దక్కలేదు. 2015 నాటికి 'జీవ రసాయన ఆయుధాలు' కూడా బూటకమని తేలింది.అందుకే కావొచ్చు... ట్రంప్ భద్రతామండలి సంగతలా ఉంచి, కనీసం చట్ట ప్రకారం అమెరికా ప్రతినిధుల సభ అనుమతి సైతం తీసుకోకుండా ఇప్పుడు చిచ్చు రగిల్చారు. ప్రపంచంలో జరిగే ఏ యుద్ధంలోనూ తలదూర్చబోనని హామీ ఇచ్చి ట్రంప్ గద్దెనెక్కారు. తీరా అందుకు విరుద్ధమైన పోకడలుపోతున్నారు. వాస్తవానికి అమెరికాఇరాన్‌లు ఒప్పందానికి చేరువలోవున్నాయని మధ్యవర్తి ఒమన్ ప్రకటించింది. కానీ 24 గంటలు గడవకుండానే ఏకపక్షంగా ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగబడ్డారు.ఇరాన్‌తో స్నేహం నటిస్తూనే సౌదీ ద్రోహం చేసిందనీ, ఖమేనీపై దాడి వెనక దాని పాత్ర ఉన్నదనీ మీడియా కథనం. తమ సైనిక స్థావరాలుంటే ఇరుగుపొరుగు కన్నెత్తి చూడరని చెబుతూ 80వ దశకం నుంచి గల్ఫ్ దేశాలన్నిటా అమెరికా వాటిని నెలకొల్పింది. ఇరాన్ ప్రతీకార దాడులు అదంతా భ్రమగా తేల్చాయి. ఇప్పుడు హోర్ముజ్ జలసంధి మూతబడింది. ట్రంప్ నెతన్యాహూ ద్వయం కదిలించిన ఈ తేనెతుట్టె ఇంకెన్ని పరిణామాలకు దారి తీస్తుందో,ఎంత జన నష్టానికీ, విధ్వంసానికీ కారణమవుతుందో చూడాల్సి ఉంది.

# శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే

**మొదటిపేజీ తరువాయి** – జిల్లాలోని పశ్చిమ ప్రాంతం తీవ్ర కరవు కాటకాలతో, కనీసం తాగడానికి నీళ్లు లేక అల్లాడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రజల కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు తొలి అడుగు వేశానని గుర్తుచేసుకున్నారు. శ్రీశైలం జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని మళ్లించి... ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే బృహత్తర లక్ష్యంతో నాడు వెలిగొండకు భూమిపూజ చేశామని తెలిపారు.అయితే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి 2014–19 మధ్య తమ ప్రభుత్వ హయాంలో రూ.1,414 కోట్లు ఖర్చు చేసి పనులను వేగవంతం చేశామన్నారు. కానీ, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాలంటూ



ప్రజలను మోసం చేసి నవ్వులపాలైందని విమర్శించారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న రూ.140 కోట్ల బిల్లులను వెంటనే క్లియర్ చేశామని, ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటివరకు రూ.585 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. అలాగే రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు.రైతుల కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ ఏడాది (2026) జులై నాటికి వెలిగొండ తొలి దశ (ఫేజ్–1) పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. అలాగే 2027–28 నాటికి ఫేజ్–2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామన్నారు. కరవు ప్రాంతంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చి, హార్టికల్చర్ సాగును ప్రోత్సహించి రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'

**మొదటిపేజీ తరువాయి** – కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు.రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ: ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు.వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్‌ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్‌లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా



దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

# జగన్ జీతం తీసుకోవడం లేదు



**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరవుతుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్రంగా స్పందించారు. ఈరోజు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల గురించి గళం విప్పుతారని ఓట్లు వేసి గెలిపిస్తే, సభకు రాకుండా పారిపోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని మండిపడ్డారు. సభకు హాజరుకాకుండా కేవలం బయట ఉంటూ జీతభత్యాలు తీసుకోవడం నైతికంగా సరికాదని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలంతా జీతాలు తీసుకుంటున్నారని, ఆ పార్టీ అధినేత జగన్ మాత్రం జీతం తీసుకోవడం లేదని చెప్పారు.కేవలం గవర్నర్ ప్రసంగం రోజున వచ్చి కాసేపు నిరసన తెలిపి వెళ్లినంత మాత్రాన అది పూర్తిస్థాయి హాజరు అనిపించుకోదని స్పీకర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం వరుసగా 65 రోజుల పాటు సభకు అనుమతి లేకుండా గైర్హాజరైతే ఆ సభ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, వారికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ప్రజా ప్రతినిధులను 'రీకాల్' చేసే హక్కు ప్రజలకు ఉండాలని, దీనిపై చట్ట సవరణలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య కేవలం ఏపీకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా చట్టసభల గౌరవాన్ని కాపాడటానికి లోక్‌సభ స్పీకర్‌ను కలిసి చర్చిస్తానని తెలిపారు.ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతి ఎమ్మెల్యే సీటు వద్ద ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సభ్యుల హాజరును కచ్చితంగా నమోదు చేస్తున్నామని, దీని ద్వారా ఎవరు ఎంతసేపు సభలో ఉన్నారో రికార్డు అవుతుందని స్పీకర్ వివరించారు. నిబంధనల ప్రకారం కనీసం 10 శాతం సీట్లు (18 మంది ఎమ్మెల్యేలు) ఉన్న పార్టీకి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తుందని, కేవలం 11 సీట్లు ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదని అయ్యన్న పాత్రుడు మరోసారి తేల్చిచెప్పారు.

# రాజ్యసభ బరిలో కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి** – మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారి కంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను



సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియను ఒడటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిఎ స్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానా లను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్ర పక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రా యమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**మొదటిపేజీ తరువాయి** –ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో భానుడి భగభగ

**మొదటిపేజీ తరువాయి** –తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

**మొదటిపేజీ తరువాయి** –తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు.రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు.మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీ సెటిలర్ల ఓట్లు ఏ ఎన్నికల్లోనైనా కీలకంగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో, వారిని ఆకట్టుకోవడానికి కవిత ఈ నినాదాన్ని వాడుకున్నారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళుతున్నారు. రేపు ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ పర్యటన ముగిసిన వెంటనే తన కొత్త పార్టీ పేరు మరియు విధివిధానాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.


# 'భారత అతిథి నౌక'పై అమెరికా దాడి చేసింది!

**మొదటిపేజీ తరువాయి** –
విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందిస్తూ, ఇరాన్ తీరానికి సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరంలో సముద్రంలో అమెరికా దారుణానికి పాల్పడిందని అన్నారు. తమ దేశానికి చెందిన ఈ నౌకను అన్యాయంగా పేల్చివేశారని మండిపడ్డారు. 130 మంది సిబ్బందితో ఉన్న భారతీయ నౌకాదళ అతిథిని అంతర్జాతీయ జలాల్లో ఎలాంటి హెచ్చరికలు లేకుండా పేల్చివేశారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.ఇరాన్‌కు చెందిన ఈ నౌకను 'భారత నావికాదళ అతిథి' అని ఇరాన్ మంత్రి పేర్కొనడం పట్ల భారత అధికార వర్గాలు స్పందించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇది దురదృష్టకర సంఘటన అయితే ఈ యుద్ధ నౌక ఆపద సమయంలో తమ సహాయం కోరలేదని వెల్లడించాయి. ఫిబ్రవరి 16 నుంచి 25 వరకు విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా పాల్గొన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత ఆ నౌక ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లిందని, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిందని గుర్తు చేశాయి.ఫిబ్రవరి 25న ఈ ఓడ తిరిగి బయలుదేరి భారత సముద్ర జలాలను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని అధికారిక వర్గాలు వెల్లడించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి.

ఫిబ్రవరి 16 నుండి 25 వరకు మాత్రమే ఆ నౌక భారత అతిథి అని, అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని ఆ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో ప్రమాదక సమయంలో ఆ నౌక ఎలాంటి సహాయాన్ని కోరలేదని వెల్లడించాయి.

# సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు

**మొదటిపేజీ తరువాయి** – ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.అదే సమయంలో భారత్ ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు



తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్‌లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

# జాతీయ సదస్సు -- సుస్థిర భారతం 2047...









ఆర్మూర్ డివిజన్ **మార్చి 06 (హంస కలంన్యూస్):** హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వేదికగా “సుస్థిర భారతం 2047 కోసం పరిశోధన, డీప్ టెక్నాలజీలపై జాతీయ సదస్సు” ఘనంగా జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలకు చెందిన నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో,రీసెర్చ్, డీప్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఇన్నోవేషన్, స్టార్టప్ సంస్కృతి, సస్టైనబుల్ డెవలప్మెంట్ వంటి, అంశాలపై విస్తృత చర్చలు నిర్వహించడం జరిగింది. నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఆధునిక పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి, వాటి సామాజిక ప్రయోజనాలపై దృష్టి సారించారు. విద్యా సంస్థలు పరిశోధన, ఆధారిత విద్యను ప్రోత్సహించడం, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, పరిశ్రమలతో అనుసంధానం పెంచడం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, సమాజ సంక్షేమం సాధించడంలో విద్యాసంస్థల పాత్ర కీలకమని వక్తలు పేర్కొన్నారు. భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే యువతలో పరిశోధనపై ఆసక్తి పెంపొందించడం, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడం, ప్రపంచ స్థాయి సాంకేతికతలను అభివృద్ధి చేయడం అత్యవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ సదస్సు ద్వారా అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక ధోరణులు, పరిశోధన అవకాశాలు, పరిశ్రమ అవసరాలపై సమగ్ర అవగాహన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం భవిష్యత్‌లో విద్యార్థులకు కూడా పరిశోధన, సాంకేతికత, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి 10 మంది అధ్యాపకులు,ఈ సదస్సులో పాల్గొన్నారు. ఇంత ప్రతిష్టాత్మకమైన జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశాన్ని కల్పించినందుకు కళాశాల యాజమాన్యం కు, కరస్పాండెంట్ కు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు అధ్యాపకుల జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

# బైరాగిగూడ పోతురాజు లింగానికి గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరాములు అందెల








**మార్చి 06 (హంస కలంన్యూస్):** పోతురాజు లింగాన్ని నేలమట్టం చేసి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ముష్కరులను కఠినంగా శిక్షించాలి - శ్రీరాములు అందెల మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బైరాగిగూడ గ్రామంలో గత అనేక సంవత్సరాలుగా బోనాల సందర్భంగా పూజలు అందుకుంటున్న పురాతన పోతురాజు లింగాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేసి నేలమట్టం చేసి, గుప్త నిధుల కోసం అక్రమ తవ్వకాలు చేపట్టిన ఘటన స్థానిక హిందూ సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారికి తెలియజేయగా వెంటనే స్పందించిన శ్రీరాములు గారు ఈరోజు ఉదయం హిందూ బంధువులు, గ్రామస్తులతో కలిసి బైరాగిగూడ గ్రామానికి చేరుకొని ధ్వంసమైన పోతురాజు లింగం స్థలాన్ని సందర్శించారు. అనంతరం గ్రామ పెద్దలతో కలిసి పోతురాజు లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దేవతలపై దాడులు చేయడం, ఆలయాలపై దుష్ప్రవర్తనలు చేయడం వంటి ఘటనలు పెరుగుతుండడం చాలా ఆందోళనకరమని అన్నారు. పోతురాజు లింగాన్ని ధ్వంసం చేసి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేయడం అత్యంత దారుణమైన చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు. హిందూ దేవాలయాలపై దాడులు చేసే ముష్కరులపై ప్రభుత్వం మరియు పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులను గుర్తించి చట్టపరంగా గట్టి శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందువుల విశ్వాసాలను, సంప్రదాయాలను ఎవరు అవమానించినా తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. బైరాగిగూడలోని పోతురాజు లింగానికి యథావిధిగా గ్రామస్తులు పూజలు చేసుకునేలా రక్షణ కల్పించాలని కందుకూరు సీఐ వెంకటేశ్వర్లు గారిని కోరారు. అదేవిధంగా పోతురాజు లింగం స్థలాన్ని అభివృద్ధి చేసి ఆలయాన్ని పునర్నిర్మించేందుకు తాను వ్యక్తిగతంగా ముందుండి సహకరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కందుకూరు మండల బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి, బైరాగిగూడ గ్రామ సర్పంచ్ పల్స కృష్ణ, ఉపసర్పంచ్ ఎలిమినేటి సంజీవ, వార్డు సభ్యులు భగవంత్, మంజుల, నగేష్, లత జంగయ్య, వినోద, దేవేందర్ గౌడ్, కిరణ్, ఏ దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శివ గౌడ్, నరేందర్ సురేందర్, అంజయ్య, మైసయ్య, శ్రీకాంత్, జంగయ్య, రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు స సాద మల్లారెడ్డి, గంగాపురం అమరేందర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్, కందుకూరు మండల సర్పంచులు, తుక్కుగూడ మాజీ కౌన్సిలర్లు, బడంగ్పేట్, మీర్పేట్, డివిజన్ల బిజెపి, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని తపన పడే వారికి ఇదో హెచ్చరిక!!




**మార్చి 06 (హంస కలంన్యూస్):** నడుస్తున్న రైలుకు వేలాడుతూ చేసే ఈ స్టంట్లు చూస్తుంటే.. ప్రాణం మీద తీపి కంటే, ఫోన్లో వచ్చే లైకుల మీద ఆశ ఎక్కువైపోయినట్టుంది. ఇలాంటి తెలివితక్కువ పనుల వల్ల ఆ యువకుడికి దక్కింది ఏంటి? కేవలం ఆస్పత్రి బెడ్ లేదా అంతిమయాత్రే కదా! మీ పిచ్చి విన్యాసాలకు ప్రాణం పోయే వరకు ఆగుతారా? ఇంట్లో మీ కోసం ఎదురుచూసే వాళ్ల గురించి కనీసం ఒక్కసారైనా ఆలోచించారా? లైకుల కోసం లైఫ్ రిస్క్ చేసేంత పిచ్చి వద్దు. ప్రాణం పోయాక ఆ రీల్స్ ఎవరూ చూడరు.. మీ కుటుంబం మాత్రం జీవితాంతం కన్నీళ్లు పెడుతుంది..

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చలివేంద్రం ఏర్పాటు విద్య కల్పన ఏకాంత్ గౌడ్






**మార్చి 06 (హంస కలంన్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్ ల ఆధ్వర్యంలో వెంకటేశ్వర్ నగర్ డివిజన్ లోని ఎంపీపీ స్కూల్ లోని చిన్నారులకు వేసవిలో సురక్షిత మంచినీటిని అందించాలని ఉదేశ్యంతో నీటి కుండలను ఏర్పాటు చేసి రోజు మినరల్ వాటర్ ని అందించే విదంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ గౌడ్, పల్నాటి అశోక్, బొట్టు శ్రీను, డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్ వినోద్, నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుసంధ్య,కార్యవర్గ సభ్యురాలు షాలినిజీతేందర్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగమణి , జ్యోతి, తదితరులు పాల్గొన్నరు. .

# సదాశివపేటలో నకిలీ సిగరెట్ల దందా..!

**-గోల్డ్ ఫ్లేక్ లైట్స్ పేరుతో డూప్లికేట్ సిగరెట్ల విక్రయం**

**-అసలు ప్యాకెట్లతో పోలిక వినియోగదారులు గందరగోళం**

**-అక్రమ దందాపై విచారణ చేపట్టాలని వినియోగదారుల డిమాండ్**







సంగారెడ్డి **మార్చి 06 (హంస కలంన్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట, ప్రాంతాల్లో నకిలీ సిగరెట్ల దందా జరుగుతున్నట్లు వినియోగదారుల నుంచి వస్తున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ప్రముఖ ఐటీసీ సంస్థకు చెందిన గోల్డ్ ఫ్లేక్ లైట్స్ బ్రాండ్ పేరుతో డూప్లికేట్ సిగరెట్లు మార్కెట్‌లోవిక్రయమవుతున్నట్లు సమాచారం. పట్టణంలోని పలు రిటైల్ దుకాణాల్లో ఈ నకిలీ ప్యాకెట్లులభ్యమవుతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. అసలు బ్రాండ్‌కు పోలికగా ప్యాకింగ్ ఉండటంతో సాధారణ వినియోగదారులు సులభంగా మోసపోతున్న పరిస్థితి నెలకొంది. స్థానికవ్యాపారులు, వినియోగదారుల వివరణ ప్రకారం అసలు, నకిలీ సిగరెట్ ప్యాకెట్లు బయటకు చూస్తే దాదాపు ఒకేలా కనిపిస్తున్నాయి. ప్యాకింగ్ డిజైన్, హెచ్చరికల ముద్రణ, బ్రాండ్ లోగో కూడా సమానంగా ఉండటంతో తేడా గుర్తించడం కష్టమవుతోందని వారు తెలిపారు. మార్కెట్ ధర కంటే 30 నుంచి 40 శాతం వరకు తక్కువ ధరకు ఈ ప్యాకెట్లు సరఫరా అవుతున్నట్లు సమాచారం. అధికారిక డీలర్ల ద్వారా కాకుండా మధ్యవర్తుల ద్వారా ఈ సరుకు సరఫరా అవుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**-ఆరోగ్యానికి ముప్పు... ప్రభుత్వానికి ఆదాయ నష్టం**

నకిలీ సిగరెట్ల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నియంత్రణలో లేని పొగాకు పదార్థాలు, ప్రమాదకర రసాయనాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.అదేవిధంగా నకిలీ సిగరెట్ల విక్రయం వల్ల ప్రభుత్వానికి జీఎస్టీతో పాటు ఇతర పన్నుల రూపంలో భారీ ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆర్థిక వర్గాలు సూచిస్తున్నాయి. ఈ అక్రమ దందాపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వినియోగదారులు అప్రమత్తంగా ఉండి అధికారిక డీలర్ల వద్ద నుంచే సిగరెట్లు కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

**-లేబుల్‌లో సూక్ష్మ తేడాలు... గుర్తించడం కష్టం**

అసలు గోల్డ్ ఫ్లేక్ లైట్స్ ప్యాకెట్‌పై గోల్డ్ రంగు స్పష్టంగా మెరుస్తూ ఉండగా, నకిలీ ప్యాకెట్లలో అది కొంత మసకబారినట్లు కనిపిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. కొన్ని ప్యాకెట్లలో ముద్రణ స్పష్టత లేకపోవడం, అక్షరాల రంగులో తేడా ఉండటం, ప్యాకెట్ నాణ్యత తక్కువగా ఉండటం వంటి లక్షణాలు గమనించవచ్చని పేర్కొంటున్నారు. అయితే ఇవి సూక్ష్మ తేడాలు కావడంతో సాధారణంగా గుర్తించడం కష్టమవుతోందని తెలిపారు.

## మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.80 లక్షలు మంజూరు చేసి మూడు బస్సులను అందజేశారు

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు.






**మార్చి 06 (హంస కలంన్యూస్):** గతంలో మెడికల్ కాలేజీని సందర్శించిన సమయంలో విద్యార్థులు హాస్టల్‌కు వెళ్లడానికి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ వంశీ కృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ వంశీ కృష్ణ ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.80 లక్షలు కేటాయించి మూడు బస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ గతంలో కాలేజీకి వచ్చినప్పుడు విద్యార్థులు హాస్టల్‌కు వెళ్లడానికి ట్రాన్స్పోర్ట్ సౌకర్యం లేదని చెప్పారని, ఆ సమస్యను పరిష్కరించేందుకు రూ.80 లక్షల నిధులతో మూడు బస్సులను అందజేశామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచిర్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తోందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. “విద్య మన హక్కు.. విద్యతోనే మన భవిష్యత్” అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , అధికారులు, మెడికల్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన ను టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం హైటెక్స్ లోని అమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



**మార్చి 06 (హంస కలంన్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 8న జరగనున్న భారీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యం శ్రీరంగం , గాలి బాలాజీ,తూము వేణు,శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి,కొప్పిశెట్టి దినేష్ కుమార్ ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , కృష్ణ రాజ్ పుత్, రంగమోహన్ ,మస్తాన్ రెడ్డి, వినోద్ ,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 35,000 లంచం తీసుకుంటూ GHMC ఎగ్జామినర్‌ను ACB అరెస్ట్



**మార్చి 06 (హంస కలంన్యూస్):** సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న +ఎవీజ అకౌంట్స్ సెక్షన్ ఎగ్జామినర్‌ను లంచం తీసుకుంటూ ాజదీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఫైల్‌ను +ఎవీజ హెడ్ ఆఫీస్‌కు పంపించేందుకు ?40,000 డిమాండ్ చేసి ?35,000 స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది....

## న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

బార్ అసోసియేషన్ సభ్యులు

జహీరాబాద్ **మార్చి 06 (హంస కలంన్యూస్):** జహీరాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించడం జరిగిందని అధ్యక్షుడు తెలిపారు.మెదక్ జిల్లా పాపన్నపేటలో జరిగిన దుష్ప్రవర్తన మరియు దురుసు ప్రవర్తన మెదక్ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది సతీష్ కుమార్ 4/3/2026న ఫిర్యాదు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళినప్పుడు, ఎస్ఐ తాను ఒక న్యాయవాది అని పూర్తిగా తెలిసి కూడా న్యాయవాదితో గొడవ పడ్డాడు. పోలీసుల చట్టవిరుద్ధ చర్యను కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నారు, కాబట్టి మా అసోసియేషన్ సభ్యులు సతీష్ కుమార్ న్యాయవాది ఈ చట్టవిరుద్ధ చర్యను నిరసిస్తూ, 6/3/2026న కోర్టు పనికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నామని, మా ఐక్యత మరియు సంఘీభావాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. జహీరాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులందరితో కలిసి న్యాయవాదిపై పోలీసులు చేసిన చట్టవిరుద్ధమైన చర్యను తీవ్రంగా ఖండించారు జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి గోపాల్ ఉపాధ్యక్షుడు మాణిక్ పటేల్. అశోక్ పటేల్. డి ఇస్మాలప్ప. సంతోష్ చంద్రశేఖర్ పటేల్. సాగర్. రామకృష్ణ జోషి. విజయ్ కుమార్. రామ్ రెడ్డి. పి శంకర్. దామోదర్ రెడ్డి జగదీష్. వెంకట్ ప్రిన్స్. సాల్మన్. అంజయ్య. సంగప్ప పటేల్. జుబేర్ ఇస్మాయిల్. సయ్యద్ అహ్మద్. సమీ. రుద్రయ్య స్వామి. తదితరులు పాల్గొన్నారు.


## జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి పలు ఆహ్వానాలు, వినతులు





**మార్చి 06 (హంస కలంన్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## తెలంగాణ ముఖ్యమంత్రిశ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న కూకట్ పల్లి నల్లచెరువు ప్రారంభోత్సవం



**మార్చి 06 (హంస కలంన్యూస్):** ఏర్పాట్లను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు, హైడ్రా కమిషనర్ రంగనాథ్ , జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్) మరియు సీనియర్ నాయకులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు, మహిళా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, చీూఖ×, మైనారిటీ, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు, దేశాల్ మిత్రమండలి సభ్యులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్..

**ఇక ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ సినిమా కాదు, అంతకుమించి ఒళ్లు జలదరించే హింస, పచ్చి నిజాలు ఉన్నట్లు కనిపిస్తోంది.**




‘యూరి: ది సర్జికల్ స్ట్రైక్’ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత డైరెక్టర్ ఆదిత్య ధర్ నుంచి ఆరేళ్ల గ్యాప్ వచ్చింది. ఇంత గ్యాప్ తీసుకుని ఆయన ఏం చేస్తున్నాడా అని ఆడియన్స్ ఎదురుచూస్తుండగా, ఇప్పుడు “ధురంధర్” అంటూ ఒక పవర్ ప్యాక్డ్, రా యాక్షన్ ట్రైలర్‌తో షాక్ ఇచ్చాడు. డిసెంబర్ 5న రిలీజ్ కానున్న ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ఇక ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ సినిమా కాదు, అంతకుమించి ఒళ్లు జలదరించే హింస, పచ్చి నిజాలు ఉన్నట్లు కనిపిస్తోంది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు ఈ ట్రైలర్ సినిమాలోని మెయిన్ క్యారెక్టర్లను పరిచయం చేసే తీరు చాలా భయంకరంగా ఉంది. ముఖ్యంగా అర్జున్ రాంపాల్ పోషించిన ‘మేజర్ ఇక్బాల్’ ఏజెంట్ గా పాత్రను పరిచయం చేసిన విధానం గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఒక వ్యక్తి శరీరం నుంచి కొక్కేలతో మాంసాన్ని వేలాడదీస్తున్నట్లు చూపించిన షాట్స్ చాలా డిస్టర్బింగ్‌గా, రాగా ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాలో హీరోగా, ఒక కొత్త రకమైన లాంగ్ హెయిర్, గడ్డంతో రగ్డ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ట్రైలర్ మొత్తం ఇండియా పాకిస్తాన్ సెటప్‌లో, టెర్రరిజం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఈ కథ 2000ల తొలినాళ్లలో హిజ్బుల్ ముజాహిదీన్‌లో అండర్‌కవర్‌లో చొరబడిన మేజర్ మోహిత్ శర్మ (ఇఫ్తికార్) నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కినట్లు ప్రచారం జరుగుతోంది. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ ఈ సినిమాలో స్టార్ కాస్టింగ్ గట్టిగానే ఉంది. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ పాత్ర స్ఫూర్తితో ఆర్. మాధవన్ ‘అజయ్ సన్యల్’గా కనిపిస్తుండగా, సంజయ్ దత్ ‘ఎస్పీ చౌదరి అస్లాం’గా, అక్షయ్ ఖన్నా ‘రెహ్మాన్ డకైత్’గా పవర్ ఫుల్ రోల్స్‌లో కనిపించారు. ట్రైలర్ మొత్తం యాక్షన్ మోడ్‌లోనే సాగింది. అయితే, ఇది రొటీన్ బాలీవుడ్ దేశభక్తి టెంప్లేట్‌ను ఫాలో అవుతుందా అనే అనుమానం కూడా కలుగుతోంది. కానీ, డైరెక్టర్ ఆదిత్య ధర్ ‘యూరి’తో ప్రూవ్ చేసుకున్నాడు కాబట్టి, యాక్షన్ సీక్వెన్సులు, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సినిమాకు ప్లస్ అయ్యేలా ఉన్నాయి. అయితే, ట్రైలర్‌లో చూపించిన హింస డోస్ కాస్త ఎక్కువగానే ఉంది. ఇది ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.


# పవన్‌కల్యాణ్ ‘ఉస్తాద్.. ’ కోసం రంగంలోకి దిగేనా?

> ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ‘హరి హర వీరమల్లు’ షూటింగ్‌ని పూర్తి చేయడమే కాకుండా దాని కోసం రంగంలోకి దిగి అందిరిని ఆశ్చర్య పరిచారు.

జనసేనాని, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఫుల్ జోష్‌తో ఉన్నారు. అదే జోష్‌తో వరుసగా పెండింగ్‌లో ఉన్న సినిమాలని చక చక పూర్తి చేస్తూ మునుపెన్నడూ లేనంతగా అభిమానుల్లో జోష్ నింపుతూ సరికొత్త ఉత్సాహాన్ని అందిస్తున్నారు. ఓ పక్క ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరో పక్క సినిమాలు వరుసగా పూర్తి చేస్తున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న హరి హర వీరమల్లు షూటింగ్‌ని పూర్తి చేయడమే కాకుండా దాని కోసం రంగంలోకి దిగి అందిరిని ఆశ్చర్య పరిచారు. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు మూవీ ప్రమోషన్స్‌కు ఆమడ దూరం ఉండే పవన్ కల్యాణ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ప్రమోషన్స్‌లో పాల్గొనడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. హరి హర వీరమల్లు ప్రమోషన్స్‌ని తన భూజలకెత్తుకుని ఎంత వరకు ప్రమోట్ చేయాలో అంతవరకు చేసి పవన్ ఇలా కూడా చేస్తాడా? అని అంతా అవాక్కయ్యేలా చేశారు. ఫలితం ఎలా ఉన్నా ప్రాజెక్ట్ డిలే అయింది కాబట్టి నిర్మాత ఏ.ఎం.రత్నం నష్టపోకూడదని తన వంతు ఏ మేరకు సహాయ సహకారాలు అందించాలో అంత వరకు చేసి సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లారు. ట్రైలర్: ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. ఇదే పంథాను ఓజీ కి కూడా అనుసరించి మరోసారి అందరిని ఆశ్చర్యపరిచారు పవన్. సుజీత్ డైరెక్షన్‌లో పవన్‌తో నిర్మాత డీవీవీ దానయ్య నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 25న భారీ స్థాయిలో విడుదలై పవన్ కల్యాణ్ సినిమాల్లోనే సరికొత్త రికార్డులు నెలకొల్పింది. వరల్డ్ వైడ్‌గా ఈ మూవీ దాదాపుగా రూ. 300 కోట్ల మేర వసూళ్లని రాబట్టి పవన్ స్టామినాని నిరూపించింది. దీని తరువాత పవన్ నుంచి వస్తున్న మూవీ ఉస్తాద్ భగత్‌సింగ్. హరీష్ శంకర్ డైరెక్టర్. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ హరి హర వీరమల్లు, ఓజీ చిత్రాల తరహాలో ఆలస్యం అవుతూ వచ్చిన ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు పూర్తయింది. పవన్‌కు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయింది. బ్యాలెన్స్ వర్క్ పూర్తి కావాల్సి వుంది. గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్ బస్టర్ తరువాత హరీష్ శంకర్, పవన్‌ల కలయికలో రానున్న సినిమా కాబట్టి ఉస్తాద్ భగత్‌సింగ్ పై భారీ అంచనాలున్నాయి. డిసెంబర్ నుంచి ప్రమోషన్స్ మొదలు పెట్టాలని దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు. ఫస్ట్ సింగిల్‌ని డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నామని రీసెంట్‌గా జరిగిన 12ఏ రైల్వేకాలనీ మూవీ ఈవెంట్‌లో వెల్లడించారు. ‘హిట్ 3’ దొంగ సొంత టీమ్‌లో లేడు.. ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్! వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే హరి హర వీరమల్లు, ఓజీ చిత్రాల ప్రమోషన్స్‌లో పాల్గోని ఫ్యాన్స్‌లో జోష్ పెంచిన పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్‌సింగ్ మూవీ ప్రమోషన్స్‌లోనూ పాల్గొంటారా? అంత టైమ్ కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఫ్యాన్స్ కూడా పవన్ ఉస్తాద్ ప్రమోషన్స్‌ని కూడా ముందుండి నడిపిస్తారా? లేక టీమ్‌కే వదిలేస్తారా? అని చర్చించుకుంటున్నారు. పవన్ వస్తే వచ్చే మైలేజీ వేరుగ ఉంటుందని, తను ప్రమోషన్స్‌లో పాల్గొనాలని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. అంతా ఆశపడుతున్నట్టే ఉస్తాద్.. కోసం పవన్ రంగంలోకి దిగుతాడా? అన్నది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# ‘హిట్ 3’ దొంగ సొంత టీమ్‌లో లేడు.. ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్!

**‘హిట్ 3’ సినిమా థియేటర్లలోకి రావడానికి 18 గంటల ముందే, ఆ సినిమా ‘ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ’తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది.**



‘ఐబొమ్మ’ రవి అరెస్ట్ తర్వాత, అతని పైరసీ సామ్రాజ్యం గురించి ఒక్కొక్కటిగా షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఇండస్ట్రీకి వందల కోట్లు నష్టం కలిగించాడని పోలీసులు చెబుతున్నా, అసలు ఇతను ఈ పైరసీని ఎలా నడిపించాడనేది పెద్ద మిస్టరీ. అయితే, నాని ‘హిట్ 3’ సినిమా విషయంలో జరిగిన ఒక సంఘటన, రవి టెక్నిక్ ఎంత డేంజరస్‌గా ఉందో బయటపెట్టింది. ‘హిట్ 3’ సినిమా థియేటర్లలోకి రావడానికి కొన్ని గంటల ముందే, ఆ సినిమా ‘ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ’తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. ఇది చూసి ఇండస్ట్రీ మొత్తం, ముఖ్యంగా నాని ప్రొడక్షన్ హౌస్ షాక్ అయింది. సినిమా ఇంకా థియేటర్లకే రాలేదు, ఓటీటీకి అసలే ఇవ్వలేదు.. మరి ఇంత క్లియర్ ప్రింట్, అదీ ఒరిజినల్ క్వాలిటీతో ఎలా బయటకు వెళ్లింది? అనే ప్రశ్న ఇండస్ట్రీలో అప్పట్లో బాగా వైరల్ అయ్యింది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు సహజంగా ఇలా జరిగినప్పుడు, అందరి వేళ్లూ ప్రొడక్షన్ టీమ్ వైపే చూపిస్తాయి. తమ సొంత టీమ్‌లోనే ఎవరో దొంగ ఉన్నాడని, ఉద్యోగుల్లో ఎవరో ఒకరు ఈ ఫైల్‌ను లీక్ చేసి ఉంటారని ఆ ప్రొడక్షన్ హౌస్ భావించింది. దీనివల్ల కంపెనీలో ఒకరిపై ఒకరికి నమ్మకం పోతుంది, అనవసరమైన అనుమానాలు మొదలవుతాయి. ‘హిట్ 3’ టీమ్ కూడా కొద్దికాలం పాటు తమ వాళ్లనే అనుమానించింది. కానీ, ఐబొమ్మ రవి అరెస్ట్ తర్వాత పోలీసులు చేసిన విచారణలో అసలు నిజం బయటపడింది. ‘హిట్ 3’ లీక్ వెనుక “లోపలి మనిషి” లేడు. ఐబొమ్మ రవే నేరుగా ఆ సినిమా సర్వర్లను హ్యాక్ చేసి, ఫైల్‌ను దొంగిలించినట్లు పోలీసులు నిన్న నిర్ధారించారు. ఇది మామూలు పైరసీ కాదు, ఇది ఒక పక్కా ‘హై లెవెల్ హ్యాకింగ్’ అని అందరికీ ఒక క్లారిటీ వచ్చింది. ట్రైలర్: ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. ఇది ఇండస్ట్రీకి చాలా పెద్ద వార్నింగ్ బెల్. రవి కేవలం ఓటీటీలో వచ్చిన తర్వాత కంటెంట్‌ను కాపీ చేయట్లేదని ఈ సంఘటనతో తేలిపోయింది. ఏకంగా సినిమా రిలీజ్‌కు ముందే, ఫైనల్ ప్రింట్‌ను దాచుకునే మెయిన్ సర్వర్లనే హ్యాక్ చేసి, ఫైల్‌ను ఎత్తుకెళ్లాడు. అందుకే అతనికి కొన్ని గంటల ముందే ‘ఒరిజినల్ క్వాలిటీ’ దొరికింది. ఈ టెక్నాలజీతోనే అతను కోట్లు సంపాదించి ఉంటాడని అర్థమవుతోంది. ‘హిట్ 3’ ఉదంతం ఒకటి చాలు, ఐబొమ్మ రవి నెట్‌వర్క్ ఎంత బలంగా ఉందో చెప్పడానికి. ఇన్నాళ్లూ తమ ఉద్యోగులనే అనుమానిస్తున్న ప్రొడక్షన్ హౌస్‌లకు ఇప్పుడు అసలు దొంగ ఎవరో తెలిసింది. ఈ హ్యాకింగ్ స్కెచ్ బయటపడటంతో, ఇకనైనా ఇండస్ట్రీ తమ డిజిటల్ సెక్యూరిటీని పటిష్టంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని పోలీసులు చెబుతున్నారు.

# ప్రకృతి అందాల నడుమ అందాల నేహా



‘చిరుత’ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత సినిమా హిట్ కావడంతో బ్యాక్ టు బ్యాక్ పెద్ద హీరోల సినిమా ఆఫర్లు వస్తాయి అనుకున్నారు. కానీ నేహా శర్మ తప్పుడు అడుగుల కారణంగా కెరీర్ మొత్తం తలకిందులు అయిందనే వారు చాలామంది ఉన్నారు. చిరుత వంటి మంచి హిట్ మూవీ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని సినిమాలను ఎంపిక చేసుకుంటే తప్పకుండా పెద్ద సినిమా ఆఫర్లు వచ్చేవి. చిన్న సినిమాలకు ఓకే చెప్పడం, పెద్దగా ప్రాధాన్యత లేని సినిమాల్లో నటించడం వల్ల ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. టాలీవుడ్‌లోనే కాకుండా ఈమె ఇతర భాషల్లోనూ నటించింది. కానీ లక్ ఈమెకు కలిసి రాలేదు. కానీ అందంతో పాటు, ప్రతిభ ఉన్న కారణంగా ఇండస్ట్రీలో ఇప్పటికీ కొనసాగుతోంది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు నేహా శర్మ అందాల ఆరబోత.. నేహా శర్మ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 17 ఏళ్లు పూర్తి అవుతుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అందం అన్నట్లుగా కనిపిస్తూ కవ్విస్తూ ఉంది. 37 ఏళ్ల వయసులోనూ టీనేజర్ మాదిరిగా కనిపిస్తున్న నేహా శర్మ చాలా మందికి ఇప్పటికీ అభిమాన నటి అనడంలో సందేహం లేదు. నాజూకు అందంతో పాటు, ఫోటో జెనిక్ ఫేస్ కావడంతో నేహా శర్మను చాలా మంది ఇప్పటికీ అభిమానిస్తూనే ఉంటారు. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని చాలా మంది అంటూ ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమె షేర్ చేసే ఫోటోలు, వీడియోలను చూస్తే ఆ విషయం నిజం అనిపిస్తుంది. తాజాగా మరో ఫోటో షూట్ తో నేహా శర్మ చూపు తిప్పనివ్వడం లేదు. బాబోయ్ ఏంటి ఈ అందం అంటూ చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేసేలా ఉంది. ట్రైలర్: ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. క్లీ వేజ్ షో తో మతిపోగొడుతోంది... ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 20 మిలియన్‌ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న నేహా శర్మ ఎప్పటిలాగే మరో అందమైన ఫోటో షూట్ ను షేర్ చేసింది. ఈసారి అందమైన ప్రకృతిలో నేహా కనిపించింది. సహజంగానే నేహా శర్మ చాలా అందంగా ఉంటుంది. అలాంటి నేహా శర్మ అందమైన ప్రకృతిలో ఉంటే అంతకు మించిన అందం అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో చేస్తూ, థైస్ అందాలను చూపించడంతో పాటు, అందమైన ఫేస్ తో, డిఫరెంట్ ఔట్ ఫిట్ లో నేహా శర్మ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తున్నారు. నేహా శర్మ షేర్ చేసిన కొన్ని గంటల్లోనే ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అంతే కాకుండా దాదాపుగా రెండు లక్షల మంది ఫోటోలను లైక్ చేయడంతో పాటు, కామెంట్ చేసి షేర్ చేశారు. దాంతో ఈ అమ్మడి క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ బాడ్ న్యూస్ సినిమాతో అందాల నేహా ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... గత సంవత్సరం బాడ్ న్యూజ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రాధాన్యత ఉన్న గెస్ట్ రోల్ లో కనిపించింది. సినిమా ఆఫర్లు ఎక్కువగా వస్తున్నప్పటికీ ఆచితూచి ఎంపిక చేసుకుంటుంది అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. బాలీవుడ్‌లో ఎక్కువగా ఈమె సినిమాలు చేస్తుంది. మంచి పాత్రలతో అప్రోచ్ అయితే తప్పకుడా సౌత్ సినిమాలు చేస్తాను అని ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో నేహా శర్మ చెప్పుకొచ్చింది. తప్పకుండా ఈ అమ్మడు మరోసారి టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేయాలని ఈ ఫోటోలు చూసిన వారు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. నేహా శర్మ అందం ఏమాత్రం తగ్గకపోగా మరింత అందంగా ఇప్పుడు కనిపిస్తుంది. కనుక హీరోయిన్‌గా మరో పదేళ్ల పాటు నేహా శర్మ కు ఆఫర్లు వచ్చే స్కోప్ ఉంది. మరి ఫిల్మ్ మేకర్స్ పట్టించుకుంటారా అనేది చూడాలి.

